ప్రజాశక్తి

ఆదివారం 1 అక్టోబర్ 2023 | 5 | శ్రీ సత్యసాయి

జగనన్న సురక్ష కార్యక్రమంలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే శంకర నారాయణ

జగనన్న ఆరోగ్యసురక్షతో ఉపయోగం

ఎమ్మెల్యే శంకరనారాయణ, కలెక్టర్ పి.అరుణ్ బాబు

ప్రజాశక్తి-పరిగి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జగన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఎమ్మెల్యే శంకరనారాయణ, కలెక్టర్ అరుణ్‌బాబు తెలిపారు. పరిగి మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేలా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి జగన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అందుబాటులోకి తెచ్చారన్నారు. 45 రోజుల పాటు 5 దశల్లో ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తారన్నారు. వాలంటీర్లు, ఆరోగ్యసిబ్బంది గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి పరీక్షలు చేస్తారని చెప్పారు. ప్రతి గ్రామంలో హెల్త్ స్క్రీనింగ్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. మహిళలకు సంబంధించిన గైనకాలజిస్టులతో పాటు, ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు, చిన్న పిల్లల డాక్టరు, ఆర్థోపెడిక్స్, నేత్ర వైద్యులతో ఐదుగురిని ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే శంకర్ నారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కేస్‌షీట్ కౌంటర్, స్పాట్ సర్వీస్ సెంటర్, హెల్ప్ డెస్క్ కౌంటర్, పరీక్ష కేంద్రాలు, వైద్యుల గదులు, కంటి వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి, సిబ్బందితో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీరాములు, ఎంపిపి సవిత, సర్పంచి లక్ష్మీదేవి, ఎంపిపిలు, జయరాం, సలీం, ఎంపీటీసీ చంద్రశేఖర్, తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంపీడీవో సరస్వతితో పాటు వైద్యులు పాల్గొన్నారు.

కౌన్సిలర్లు అలా... సమస్యల పరిష్కారం ఎలా..?

◆నామమాత్రంగా 'పురం' కౌన్సిల్ మీట్ ◆ప్రజా సమస్యలపై చర్చ అంతంత మాత్రమే

అధికార పార్టీ కౌన్సిలర్లు లేక ఖాళీగా ఉన్న కుర్చీలు

సమావేశ సమయంలో చెట్ల కింద కాలక్షేపం చేస్తున్న అధికార పార్టీ కౌన్సిలర్లు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది. గత కొన్ని రోజులుగా సీజనల్ వ్యాధులు విపరీతంగా పెరుగుతున్నాయి. దీంతో పాటు అన్ని వార్డుల్లోనూ నీటి సమస్యతో పాటు ఇతర సమస్యలున్నాయి. వీటిపై నెలకు ఒక సారి జరిగే సాధరణ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు చర్చించాల్సి ఉంది. అయితే తమకు ఎందుకు అనే విధంగా కొంత మంది కౌన్సిలర్లు వ్యవహరిస్తున్నారు. శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన సాధరణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 8 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై సమగ్రంగా చర్చించి, పట్టణ సమస్యలపై చర్చించాల్సిన గౌరవ సభ్యులు ఎవరికి వారు యమునా తీరే అన్న చందంగా వ్యవహరించారు. టిడిపి కౌన్సిలర్లు చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపి సమావేశాన్ని బహిష్కరించి వెళ్లి పోయారు. ప్రతి సమావేశంలోనూ అధికారులపై నోరు పారేసుకునే కొంత మంది కౌన్సిలర్లు వారు అలా వెళ్లగానే వీరు బయటకు వెళ్లి చెట్ల కింద కాలక్షేపం చేస్తూ కూర్చొన్నారు. మిగిలిన కొంత మంది కౌన్సిలర్లతో అజెండాను అమోదం చేసుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు నాసీరా బాను, గిరీష్‌లు తమ వార్డుల్లో పారిశుధ్యం అస్తవ్యవస్తంగా మారిందన్నారు. కనీసం మురుగు కాలువలు సైతం శుభ్రం చేయడం లేదన్నారు. ఫాగింగ్ ఎక్కడా చేస్తున్నారో ఎవరికీ తెలియడం లేదన్నారు. నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. కౌన్సిలర్ రోషన్ మాట్లాడుతూ పురపాలక సంఘంలో టైటిల్ ట్రాన్స్‌ఫర్‌లు అధికారుల ప్రమేయం లేకుండానే జరిగి పోతున్నాయన్నారు. ఈ విషయంపై కమిషనర్‌ను అడిగితే ఎవరో సైట్‌ను హ్యాక్ చేశారని చెప్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల పట్టణంలో భూతగాదాలు ఎక్కువయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. వెంటనే దీనిపై సమగ్ర విచారణ జరిపి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమెండ్ చేశారు. ఇక పట్టణంలో గ్యాస్ సరఫరా నిమిత్తం ఓ ప్రవేటు కంపెనీ నిర్వాహకులు ఎక్కడ పడితే అక్కడ రోడ్లు గుంతలు కొడుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోదవాలని పలువురు కౌన్సిలర్లు కోరారు. దీనిపై స్పందించిన ఇంజినీరింగ్ ఇప్పటికే రూ.2.45కోట్లు చెల్లించాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అప్పటి నుంచి రోడ్లపై గుంతలు కొట్టడం ఆపేశారన్నారు. పట్టణ ప్రధాన సమస్యలపై చర్చించకుండా సమావేశం మమ అనిపించారు. ఈ సమావేశంలో కొంత మంది అధికార పార్టీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

భూ స్వాధీన పోరాటంలో మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న

భూ స్వాధీన స్థలంలో

ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ

ప్రజాశక్తి-చిలమత్తూరు

చిలమత్తూరులో ఇళ్ల పట్టాల కోసం పేదలు చేస్తున్న పోరాటం శనివారం 8వ రోజుకు చేరుకుంది. వ్యకాసం జిల్లా కార్యదర్శి పెద్దన్న ఆధ్వర్యంలో పేదలు భూస్వాధీన స్థలంలో పునాదులు వేసేందుకు భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా పెద్దన్న మాట్లాడుతూ గత 8 రోజులుగా ఇల్ల స్థలాలు కోసం పేదలు ఆందోళన చేపడుతున్నా ప్రభుత్వం, ప్రభుత్వ అదికారులు ఏ మాత్రం పట్టించుకోక పోవడం దారుణం అన్నారు. పేదలు అంటే ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదని విమర్శించారు. పేదలపై స్థానిక తహశీల్దార్ నాగరాజు వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గంగా ఉందన్నారు. పట్టాలిస్తామని నమ్మబలికి పేదలకు మొండిచేయి చూపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఆయన వ్యవహారం ఉందన్నారు. మూడేళ్లుగా పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఇలా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించకుంటే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, చంద్ర, రహంతుల్లా, శివ, మణిస్వామి, పేదలు పాల్గొన్నారు.

ఉద్యానవనాల ఏర్పాటే లక్ష్యం

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

గ్రీన్ భారత్ ఆధ్వర్యంలో గ్రామగ్రామాన హరిత ఉద్యనవనాలు, సాయివనాలు ఏర్పాటు చేయడమే గ్రీన్ భారత లక్ష్యమని ఫౌండర్ రెడ్డివారి శంకర్ నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పుట్టపర్తి మండల పరిధిలోని నిడిమామిడి ఇరగరాజుపల్లి ప్రాథమిక పాఠశాల్లో మొక్కలను పంపిణీ చేసి, నాటించారు. విరివిగా చెట్లు పెంచి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మండల విద్యాధికారి బొల్లె ప్రసాద్, గ్రీన్ భారత్ ఛైర్మన్ రెడ్డివారి శంకర్ నారాయణ, సిఆర్‌పి శంకరప్ప చేతుల మీదుగా అల్లనేరేడు, చింత, కానుగ, నిద్రగన్నేరు మొక్కలను ఇంటింటికీ ఒకటి పంపిణీ చేసి వాటిని నాటించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విక్రమ్, గ్రీన్ భారత్ మహిళా వెల్ఫేర్ డైరెక్టర్ సుగుణ పాల్గొన్నారు.

ఆర్టీసీలో ప్రయాణిస్తే బహుమతులు

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

డిపో పరిధిలోని ముదిగుబ్బ, రూరల్ పల్లె వెలుగు బస్సుల్లో ప్రయాణించి ఆకర్షణీయమైన బహుమతులు పొందాలని డిపో మేనేజర్ ఇనయతుల్లా తెలిపారు. ఈ సర్వీసుల్లో గిఫ్ట్ స్కీం అమల్లో ఉందన్నారు. బస్సుల్లో ప్రయాణించిన వారు తమ టికెట్లు వెనుక వారి పేరు మొబైల్ నెంబరు ఊరి పేరు రాసి డ్రైవర్ వెనుక భాగంలో అమర్చిన గిఫ్ట్ బాక్స్‌లో వేయాలన్నారు. ప్రతినెలా ఆఖరు రోజున ప్రయాణికుల సమక్షంలో లక్కీడిప్ తీసి విజేతల పేర్లు ప్రకటిస్తామన్నారు. విజేతలకు ఆకర్షనీయమైన బహుమతులు అందజేస్తామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-ముదిగుబ్బ

మండలంలోని దొరిగల్లు క్వార్టర్స్‌లో నివాసముంటున్న మల్లయ్య కుమారుడు ఇటీవల డెంగీ జ్వరానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం అనంతపురంలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఈయన మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమాని కావడంతో సమాచారం తెలుసుకున్న సూర్యనారాయణ మల్లయ్యకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు.

వైసిపి మండల కన్వీనర్‌గా జయరామిరెడ్డి

ప్రజాశక్తి-బత్తలపల్లి

మాదిరెడ్డి జయరామిరెడ్డి

బత్తలపల్లి మండల వైసిపి కన్వీనర్‌గా గుమ్మల్లకుంట గ్రామానికి చెందిన మాదిరెడ్డి జయరామిరెడ్డిని నియమిస్తూ వైసిపి కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. గతంలో ఈయన కిరణ్ కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్‌గా పని చేశారు. అప్పరాచెరువు పంచాయతీ సర్పంచిగానూ ఉండి ప్రజలకు సేవలు అందించారు. ప్రస్తుతం సచివాలయాల మండల కన్వీనర్ కొనసాగుతున్నారు. పార్టీలో క్రియాశీలకంగా పని చేస్తుండడంతో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఈయన సేవలను గుర్తించి మండల కన్వీనర్‌గా ఎంపిక చేయించారు. మండలంలో పార్టీ అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని జయరామిరెడ్డి తెలిపారు.

నాట్యమయూరి అవార్డులు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

హైదరాబాద్ రవీంద్రభారతిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. సినీ ఆర్ట్స్ అకాడమీ, నత్యమాల సంస్థ నిర్వహించిన ఆల్ ఇండియా డాన్స్ ఫెస్టివల్‌లో ధర్మవరం శ్రీ లలితా నాట్య కళానికేతన్ నాట్యాచార్యులు బాబు బాలాజీ– శిష్యులు రామ లాలిత్యా, సర్వ శ్రీ, వల్లి దేవసేన, ఆదిత్రి, వేద ప్రజ్ఞ, హృసితలు అక్కడ నత్యాన్ని ప్రదర్శించారు. అద్భుతమైన వారి నాట్యంతో నాట్య మయూరి అవార్డులను కైవసం చేసుకున్నారని గురువు బాబు బాలాజీ పేర్కొన్నారు. బాబు బాలాజీకి "నాట్య కళా మంజీరా" అవార్డుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కూచిపూడి గురువులు శ్రీ వేదాంతం రాదే శ్యామ్, సినీ నటులు వెంకట్ సల్మా నిర్వాహకులు వీరేష్ ఈకవీరలు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా డాన్స్ ఫెస్టివల్‌లో అవార్డులను అందుకుంటున్న ధర్మవరం బాబు బాలాజీ శిష్య బృందం

కార్మికుల కష్టాన్నీ దోచేస్తారా..?

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి-హిందూపురం

అధికారాన్ని అడ్డుపెట్టుకుని పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి తన బినామీ గోవర్ధన్‌రెడ్డి ద్వారా కార్మికుల కష్టార్జితాన్ని కాజేశారని, అధికారులు దీనిపై విచారణ జరిపి కార్మికులకు రావాల్సిన డబ్బులను వారికి చెల్లించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు డిమాండ్ చేశారు. నీలకంఠాపురం శ్రీరామిరెడ్డి వాటర్ సప్లయ్ స్కీమ్‌లో పని చేస్తున్న కార్మికులకు న్యాయం చేయాలని, వేతనాల్లో కోత విధించిన డబ్బులను తిరిగి చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక దీక్షలు 33వ రోజుకు చేరుకున్నాయి. శనివారం నాడు గ్రామీణ నీటి పారుదల శాఖ డీఈ కార్యాలయం ముందు కార్మికులు దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ హిందూపురం డివిజన్‌లో నీలకంఠపురం శ్రీ రామిరెడ్డి విభాగంలో 52 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వీరికి ప్రభుత్వం నుంచి నెలకు రూ.18వేలు వేతనాలు ఇస్తుంటే ఇందులో రూ.1200 పిఎఫ్‌తో పాటు రూ.2800 కోత విధించారన్నారు. ఎఎస్‌ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ జినామీ గోవర్ధన్ రెడ్డిని అడ్డుపెట్టుకుని అడ్డంగా కార్మికుల సోమ్మును కాజేశారన్నారు. దీంతో పాటు పిఎఫ్ ఖాత జమ చేయాల్సిన నిధులను 18 నెలల నుంచి జమ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీనిపై అధికారులు విచారణ జరిపి కార్మికులకు మోసం చేసిన గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్పీ శ్రీనివాసులు, పుట్టపర్తి గౌరవ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, హిందూపురం డివిజన్ యూనియన్ నాయకులు సోమశేఖర్, రామాంజనేయులు, నాగేంద్ర, మురళి, గిరీష్ పాల్గొన్నారు.



దీక్షనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

సమర్థవంతంగా పనిచేద్దాం : ఎస్పీ

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

ప్రజలకు పోలీసు శాఖపై నమ్మకం కలిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహిద్దామని ఎస్పీ ఎస్‌వి.మాధవ్ రెడ్డి పోలీసు సిబ్బందికి సూచించారు. కదిరి టౌన్ నూతన సిఐగా బాధ్యతలు స్వీకరించిన డివి.నారాయణరెడ్డి శనివారం నాడు ఎస్పీ చాంబర్లో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిశారు. కోవెలకుంట్ల సిఐగా పనిచేస్తున్న డివి.నారాయణరెడ్డి బదిలీల్లో భాగంగా కదిరి పట్టణానికి వచ్చారు. సమర్థవంతంగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని ఎస్పీ ఆయనకు సూచించారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థికసాయం

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎంటి విభాగంలో ఎఆర్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కిరణ్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. వారి కుటుంబానికి శాఖ పరంగా రావాల్సిన ఆర్థిక సాయం చెక్కులను కిరణ్ కుమార్ సతీమణి అంజలి కుమారికి ఎస్పీ మాధవ్ రెడ్డి శనివారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ కుటుంబాలకు ఎప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. శాఖా పరంగా రావాల్సిన ప్రయోజనాలను త్వరగా అందేలా చూస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ విష్ణు ఎఆర్ డీఎస్పీ విజయ్ కుమార్, సూపరింటెండెంట్ సరస్వతి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

టిడిపి నాయకుల పాదయాత్రను ప్రారంభిస్తున్న పల్లె రఘునాథరెడ్డి

రాజకీయ కక్షతోనే చంద్రబాబు అరెస్టు

మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడును రాజకీయంగా ఎదుర్కొనలేక కక్షతోనే ఆయన్ను జైలుకు పంపారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడుకు మద్దతుగా ఓడి చెరువు మండలం మహమ్మదాబాద్ క్రాస్ నుంచి తిరుమాలకు చేపట్టిన పాదయాత్రను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఆందోళనకు గురిచేసి వచ్చే ఎన్నికల్లో వైసిపి గెలవాలన్న ఉద్దేశంతో చంద్రబాబును అరెస్టు చేయించారన్నారు. వైసిపి ఎన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా బయటికి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం ఎంపీటీసీ శ్రీనివాసులు, ఆంజనేయులు, నాగేంద్ర, రామాంజనేయులు, రమేష్, బోనాల బాలకృష్ణ ,అంజి, శీన, నిజాం, ఓబుల్ రెడ్డి, ఆర్‌ఎంపి జాకీర్, అంజినప్ప, శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

మద్దిలేరు వాగు వంతెన పరిశీలన

ప్రజాశక్తి-కదిరి టౌన్

రూరల్ మండలం పట్నం పంచాయతీ పరిధిలో ఉన్న మద్దిలేటి వాగు పూర్తిగా కొట్టుకుపోవడంతో మలకవే ముల నుంచి బత్రేపల్లి, మల్లేపల్లి గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలో శనివారం పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ చీఫ్ బాలునాయక్, ఎస్ఇ భగ్యరాజ్ మద్దిలేరు వాగు వంతెనను పరిశీలించారు. వైస్ ఎంపిపి, గ్రామస్తులు మాట్లాడుతూ పది రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పై నుంచి వస్తున్న మద్దిలేరు ఉధృతంగా ప్రవహించడంతో వంతెన పూర్తిగా తెగిపోయిందన్నారు. దీంతో రాకపోకలకు తీవ్రత ఇబ్బందు లు పడుతున్నామని వాపోయారు. స్పందించిన అధికారులు వంతెన (బ్రిడ్జ్)ను మంజూరు చేసి రాకపొకలకు అంతరా యం లేకుండా సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఇఇ డిఎల్ శ్రీనివాసులు, డిఇ హనుమంతరాయిశెట్టి, సి.విశ్వనాథ్‌రెడ్డి, ఎఇ తులసీప్రసాద్, జెఇ రాజేంద్రప్రసాద్, అధికారులు, సర్పంచి చలపతినాయక్, ప్రజలు పాల్గొన్నారు.



మద్దిలేరు వంతెనను పరిశీలిస్తున్న పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్

నేడు మున్సిపాల్టీలో 'స్వచ్ఛత హి సేవ'

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛత హీ కార్యక్రమం పుట్టపర్తి మున్సిపాలిటీలో శనివారం నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. చిత్రావతి నది బ్రిడ్జి సర్కిల్ నుంచి గంగమ్మ దేవాలయం వరకు స్వచ్ఛత హి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ అరుణ్ బాబు పాల్గొంటారన్నారు. మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, అధికారులు, ప్రజలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

'అధికార' ప్రోద్బలంతో ఓట్ల తొలగింపు

◆భవిష్యత్తులో అధికారులకు ఇబ్బందులు తప్పవు ◆టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్

ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరంలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని వైసిపి నేతలు టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించేస్తున్నారని, దీనిని నియంత్రించకుంటే భవిష్యత్తులో సంబంధిత అధికారులు ఇబ్బందులు పడకతప్పదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరంలో టీడీపీ సానుభూతిపరుల ఓట్ల తొలగింపు అంశం మీద పరిటాల శ్రీరామ్ ఆర్డీవో కార్యాలయానికి శనివారం సాయంత్రం వెళ్లి ఎన్నికలు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న బూత్‌లెవల్ అధికారులను స్థానిక ఎమ్మెల్యే తన ఇంటివద్దకు పిలుపించుకుని టీడీపీ సానుభూతిపరుల ఓట్లను తొలగించమని ఒత్తిడి చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో దాదాపు 16వేల ఓట్లు నకిలీవి ఉన్నాయని, తాము గతంలోనే ఫిర్యాదు చేశామని చెప్పారు. దానిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలూ తీసుకోలేదన్నారు. గత కొన్ని ఓట్ల పరిశీలన పేరుతో గత కొన్ని రోజులుగా కొంతమందికి నోటీసులు ఇస్తున్నారని, వాటిని పరిశీలిస్తే తాము ఫిర్యాదు చేసిన జాబితాలో వారికి ఎవరికీ నోటీసులు రాలేదన్నారు. కేవలం వైసీపీ నాయకులు చెప్పిన విధంగానే నోటీసులు ఇస్తున్నారన్నారు. గత జనవరిలో 8వేల మందికి ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఓట్లు తొలగించారన్నారు. ప్రస్తుతం బిఎల్‌ఒలను ఇంటి వద్దకు పిలిపించుకుని గుర్రం శ్రీనివాసులు అనే వ్యక్తి బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే చెప్పినట్టుగా లేదా అధికార పార్టీ నాయకులు చెప్పినట్టుగా బిఎల్‌ఎలు నడుచుకుంటే భవిష్యత్తులో ఇబ్బందులు పడతారన్నారు. ఇప్పటికైనా అధికారులు నిష్పక్షపాతంగా ఓట్ల సవరణ చేపట్టాలన్నారు.

రాష్ట్రస్థాయి బాడ్మింటన్ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ధర్మవరం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం శైలజ తెలిపారు. అండర్–16 విభాగంలో నవనీత్, చిరంజీవి, అండర్–19లో షఫీవుల్లా, మనోజ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వీరు త్వరలో కర్నూలులో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులను హెచ్‌ఎంతో పాటు పిడి నాగేంద్ర, హిందీ పండిట్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు రఫిక్, శ్రీనివాసులు, హేమలత, తులసీకుమారి, ప్రసాద్‌బాబు, రామకృష్ణారెడ్డి, దివాకర్, నాగరాజు, నాగేం భాస్కర్, చందు అభినందించారు.

ఒపిఎస్‌ను అమలు చేయాలి : ఎపిటిఎఫ్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్, జిపిఎస్‌ను రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ స్కీం(ఓపిఎస్)ను అమలు చేయాలని ఎపిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన స్థానిక ఆర్‌డిఒ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. శ్రీనివాసులు మాట్లాడుతూ జిపిఎస్ విధానం సిపిఎస్ కంటే ఘోరమైందని, దానిని అందరూ వ్యతిరేకించాలని కోరారు. జిల్లా కార్యదర్శి ఆర్.చంద్ర మాట్లాడుతూ పెండింగ్ 3 డిఎలు వెంటనే విడుదల చేయాలని కోరారు. సబ్ కమిటీ సభ్యుడు ఎస్.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ 117 జిఒను రద్దు చేయాలన్నారు. నాగభూషణ మాట్లాడుతూ ఎన్ని నిర్బంధాలు, ఆటంకాలు సృష్టించినా ధర్నాను విజయవంతం చేస్తామన్నారు. అనంతరం ఆర్‌డిఒ కార్యాలయం నుంచి ర్యాలీగా కలెక్టరేట్ చేరుకుని డిఆర్‌ఓ కొండయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సబ్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్లు జవ్వాజి నాగరాజు, బి.రాజశేఖర్, రమణారెడ్డి, బలరాం, రఘునాథ రావు, రామంజి,

డిఆర్ఒ కొండయ్యకు వినతి పత్రం అందజేస్తున్న ఎపిటిఎఫ్ నాయకులు

రాజశేఖర్, ఆంజనేయులు, శంకర నారాయణ, బయన్న, రంగిష్, నాగరాజు పాల్గొన్నారు.

రొద్దం : అక్రమ నోటీసుల ద్వారా ఉద్యమాన్ని ఆపలేరని ఎపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ మల్లికార్జున హెచ్చరిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను మోసగించి జిపిఎస్ విధానాన్ని అమలు చేయడం దుర్మార్గమన్నారు. ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా పోలీసులు శుక్రవారం రాత్రి ఉపాధ్యాయులకు ముందస్తు నోటీసులు ఇవ్వడం అప్రజాస్వామికమన్నారు.

ధర్మవరంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం

కౌన్సిల్ సమావేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చర్యలు చేపట్టామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. మున్సిపల్ సమావేశ భవనంలో శనివారం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించా రు. ఆమె మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. కౌన్సిలర్లు గజ్జల శివ, పురుషోత్తంరెడ్డి, మేడాపురం వెంకటేశ్, కోఆప్షన్ సభ్యుడు బశెట్టి రామకష్ణయ్య లేవనెత్తిన అంశాలపై ఛైర్‌పర్సన్, కమిషనర్ బండి శేషన్న స్పందిస్తూ వీధిలైట్లు పగలు వెలగకుండా చర్యలు చేపడతామని, ప్రమాదకర ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేస్తామని, ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించేలా ఉన్నతాధికారులతో మాట్లాడుతామని తెలిపారు. అనంతరం అజెండాలోని అంశా లపై చర్చించి సభ్యులు ఆమోదించారు. సమావేశంలో వైస్ ఛైర్మన్లు వేముల జయరామిరెడ్డి, షంషాద్ బేగం, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

అక్రమాలను అరికట్టాలి

ప్రజాశక్తి-కదిరి అర్బన్

సమావేశంలో పాల్గొన్న చైర్ పర్సన్ నజిమున్నీసా

పట్టణంలో ఎక్కడ చూసినా అక్రమాలు జరుగుతున్నాయని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని కౌన్సిలర్లు సమావేశంలో అధికారులకు తెలిపారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ నజిమున్నిసా అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం నిర్వహించారు నిర్వహించారు. అభివృద్ధి పనులను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడానికి కృషి చేయాలని సభ్యులు అధికారులకు సూచించారు. అజెండాలో పొందుపరిచిన అంశాల న్నింటినీ ఆమోదించినట్లు సభ్యులు తెలిపారు. సమావేశంలో కమిషనర్ శ్రీహరిబాబు, డిఇ విజయ్ కుమార్, డిపిఒ చంద్రమ్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, ఆయా శాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో రెడ్డి జెఎసి నాయకులు

క్రీడాకారులకు చేయూత

హిందూపురం : హిందూపురం, పరిగి మండలాలకు చెందిన విద్యార్థినులు గత నెలలో చిత్తూరు జిల్లాలో జరిగిన సిలాట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబచచి కేరళలో జరిగే 'సౌత్ జోన్ పెంకాక్ సిలాట్' యుద్ధ క్రీడలకు ఎంపికయ్యారు. ఈ ఏడు గురికి జిల్లా రెడ్డి జెఎసి సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటేష్‌రెడ్డి శనివారం ఏకరూప దుస్తుల(స్పోర్ట్స్ డ్రెస్)ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ క్రీడాకారులకు కులాల కు అతీతంగా తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. విద్యార్థులు జాతీయ, అంతర్జాతీ య స్థాయికి ఎదిగి జిల్లా పేరు రాష్ట్ర, దేశ స్థాయిలో వినపడేలాగా కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమం లో జెఎసి నియోజకవర్గ అధ్యక్షులు పరమేశ్వర్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు వై.నరసింహారెడ్డి, స్పోర్ట్స్ ట్రైనర్ జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

1న యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాలు

పెనుకొండ : యుటిఎఫ్ ఆవిర్భవించి 49 ఏళ్లు పూర్తయి 50 వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భం గా అక్టోబర్ 1వ తేదీ విజయవాడలో నిర్వహిస్తున్న స్వర్ణోత్సవ సంబరాలను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ పిలుపునిచ్చారున. పెనుకొండ డివిజన్ నుంచి శనివారం నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు. వెళ్లిన వారిలో గౌరవాధ్యక్షులు భూతన్న, నబి, నరేష్, రమేష్, శేషాద్రి, గంగాధర్, మారుతి, జోగప్ప, తదితరులు ఉన్నారున.

ఇంటి వద్దకే బియ్యం పంపిణీ చేయాలి

సోమందేపల్లి : ఎండియు వాహనాల ద్వారా కార్డుదారుల ఇంటి వద్దకు వెళ్లి బియ్యాన్ని సరఫరా చేయాలని సిఎస్‌డిటి గిరిధర్ సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎండియు వాహనదారులు, రేషన్ డీలర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీలర్లు తూకాల్లో మోసం చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీదేవి, ఎండియు వాహందారులు, డీలర్లు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు

నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ ఫరూక్

ప్రజాశక్తి -పెనుకొండ

నగర పంచాయతీలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ఛైర్‌పర్సన్ ఉమర్ ఫరూక్ పేర్కొన్నారు. పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయ సమావేశ భవనంలో శనివారం ఛైర్‌పర్సన్ అధ్యక్షతన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలోని అంశాలపై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి తన వార్డులో తాగునీరు, వీధిలైట్ల సమస్యలను ప్రస్తావించగా స్పందించిన కమిషనర్ వంశీకృష్ణ భార్గవ మాట్లాడుతూ తొందరలోనే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కౌన్సిలర్ రఘునాథ్‌రెడ్డి మెయిన్ రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరారు. కౌన్సిలర్ తయూబ్ బోరు మరమ్మతులు చేయాలని, ప్రధాన రహదారిలో డివైడర్ మధ్యలో చెత్త వేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఫ్లవర్ మార్కెట్‌కు వైఎస్ఆర్ పూల మార్కెట్‌గా నామ

సమావేశంలో సమస్యలు వివరిస్తున్న కౌన్సిలర్లు

కరణం చేయాలని కోరారు. కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వద్ద ట్రాఫిక్ సమస్య కారణంగా పూల అంగళ్లను ఒక చోట ఏర్పాటు చేసేలా చర్చించి నిర్ణయం తీసుకున్నామన్నారు. సమావేశంలో వైస్ ఛైర్మన్లు సునీల్, నందినిరెడ్డి, కౌన్సిలర్లు, నగర పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

'నవరత్నాలు'తో పేదల జీవితాల్లో వెలుగులు

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

జగన్ ప్రభుత్వం చేపట్టిన 'నవరత్నాలు' పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారున. 'గడప గడపకూ మన ప్రభుత్వం' కార్యక్రమంలో శనివారం ఎమ్మెల్యే పట్టణంలోని 30వ వార్డులో పర్యటించారు. స్థానికల ఫిర్యాదు మేరకు విద్యుత్ హైటెన్షన్ వైర్లను వెంటనే సరిచేయించాలని విద్యుత్ ఎఇ కొండారెడ్డిని ఆదేశించారు. సుందరయ్యనగర్ లోని గణేష్ మున్సిపల్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయుల కొరత ఉందని హెచ్ఎం చెప్పడంతో సత్వరం ఖాళీలను భర్తీ చేయాలని విద్యా శాఖ ఉన్నతాధి కారులతో ఎమ్మెల్యే మాట్లాడారు.

30 వ వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

అనంతరం సచివాలయాన్ని సందర్శించి సంక్షేమ పథాకాలపై ఆరా తీశారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ డిఇ వన్నూరుస్వామి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శీన, పట్టణ సచివాలయాల కన్వీనర్లు చందమూరి నారాయణరెడ్డి, కౌన్సిలర్లు బోయ రమాదేవి, బ్రహ్మయ్య, వైఎస్ఆర్ఎస్‌యూ నాయకులు అమర్‌నాథరెడ్డి ఉన్నారు.

కమిషనర్‌కు తోపుడు బండ్ల వ్యాపారుల వినతి

ప్రజాశక్తి -పెనుకొండ

పట్టణంలోని దర్గా సర్కిల్ స్థలంలో తోడుబండ్లు పెట్టుకోవడానికి చిరు వ్యావారులకు అవకాశం కల్పించా లని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ వంశీకృష్ణ భార్గవకు సిఐటియు ఆధ్వర్యంలో తోపుడుబండ్ల చిరు వ్యాపారులు వినతి పత్రం సమర్పించారు. సిఐటియు నాయకులు మాట్లాడుతూ దర్గా సర్కిల్ స్థలంలో 25 ఏళ్లుగా చిరువ్యావారులు తోపుడు బండ్లపై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ తద్వారా వచ్చే ఆదాయంతో కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. ఆ స్థలంలో ప్రస్తుతం

కమిషనర్‌కు వినతి పత్రం ఇస్తున్న తోపుడు బండ్ల వ్యాపారులు

సులభ్ కాంప్లెక్స్ కట్టాలని తోపుడు బండ్లు తొలగించాలని ఆదేశించడం తగదన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, రెడ్డప్పరెడ్డి, చిరు వ్యాపారులు రాజురావు, వన్నూరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

చెన్నేకొత్తపల్లి : మండల పరిధిలోని న్యామద్దెల గ్రామానికి చెందిన నల్లప్ప కుమారుడు పూజారి నరసింహమూర్తి భార్య మంజుల(22) చర్మ వ్యాధితో బాధపడుతుండేది. గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువ పక్కన పొలాల్లో శనివారం ఆమె అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. అటుగా వెళ్లిన స్థానికులు గుర్తించి సమాచారం ఇవ్వడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతురాలి తల్లి అంజినమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

ఘనంగా పౌష్టికాహార మాసోత్సవం

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని బూదిలి సచివాలయంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రజిత అధ్యక్షతన పౌష్టికాహార మాసోత్సవం, పోషణ మేళా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సర్పంచి రామాంజినేయులు, ఎంపిటిసి మంజునాథగౌడ్, పంచాయతీ సెక్రటరీ గంగాధర్ నాయక్ పాల్గొన్నారు. బూదిలి, పాలసముద్రం సెక్టార్ల అంగన్వాడీ కార్యకర్తలు పౌష్టికాహారం గురించి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. పాలసముద్రం సెక్టార్ మల్లాపల్లి అంగన్వాడీ హెల్పర్ నరసమ్మ ఉద్యోగ విరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న దశ్యం

వృద్ధాశ్రమంలో అన్నదానం

మడకశిర : మండల పరిధిలోని గుర్రపుకొండ గ్రామానికి చెందిన డి.రంగప్ప కుటుంబ సభ్యులు భవ్య, మంజునాథ్ దంపతుల కుమారుడు హయాన్స్ జన్మదినం సందర్భంగా అమిదాల గొంది సమీపంలోని వెంకటేశ్వర వృద్ధాశ్ర మంలో శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. అలాగే ఆర్.అనంత పురం గ్రామానికి చెందిన రాధమ్మ, నరసే గౌడ్ దంపతుల కుమారుడు తేజస్‌గౌడ్ జన్మదినాన్ని వృద్ధాశ్రమంలోనే నిర్వహించారు. కార్యక్రమంలో భవ్య, మంజునాథ్, రాధమ్మ, కావ్య, ప్రణీత, వృద్ధాశ్రమం నిర్వాహకులు తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

అంధుల ఇండియా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా వసంత్‌కుమార్

హిందూపురం : అక్టోబర్ 12నుంచి 18వ తేదీ వరకూ బాంగ్లాదేశ్‌లో యునైటెడ్ గోల్డెన్ సిటిజెన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ టి-20 భారత్-బాంగ్లాదేశ్ దివ్యాంగుల క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. ఈ టీం కెప్టెన్‌గా పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన వై.వసంత్‌కుమార్‌ను ఎంపిక చేసి ఆహ్వానం పంపారు. విషయం తెలుసుకున్న బాలాజీ కళాశాల ప్రిన్సిపల్ వీరభద్రప్ప శనివారం వసంత్ కుమార్‌ను అభినందించి, ఆర్థికసాయం అందజేశారు. వై.వసంత్ కుమార్ మాట్లాడుతూ తమ జట్టు బాంగ్లాదేశ్ టూర్ వెళ్లేందుకు పట్టణంలోని ప్రముఖులు, పెద్దలు చేయూతనివ్వాలని కోరాడు.

పోషకాహారం తీసుకోండి

రొద్దం : ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తప్పక తీసుకోవాలని సిడిపిఒ శాంతలక్ష్మీ సూచించారు. మండల పరిధిలోని ఆర్.మరువపల్లి వెలుగు కార్యాలయంలో శనివారం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అనురాధ ఆధ్వ ర్యంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సిడిపిఒ శాంతలక్ష్మీ, మండల స్పెషలాఫీసర్, తహశీల్దార్ అనంతచారి పాల్గొని మాట్లాడారు. ఆహారం తిన్న వెంటనే కాఫీ, టీ తాగరాదన్నారు. చిరు ధాన్యాలు, ఆకుకూరలు ప్రతి రోజూ తీసుకోవాలన్నారు. గర్భం దాల్చినట్లు తెలిసిన వెంటనే అంగన్‌వాడీలో పేరు నమోదు చేసుకుని ప్రయోజనాలు పొందాలని, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. బాల్యవివాహాల వల్ల నష్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్యామలగౌరి, జయమ్మ, అనసూయమ్మ, లక్ష్మమ్మ, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఆధ్వర్యంలో 'మార్పు రావాలి' నాటక ప్రదర్శన

పెనుకొండ : పట్టణంలోని గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో శనివారం ఆర్‌డిటి ఆధ్వర్యంలో 'మార్పు రావాలి' నాటక ప్రదర్శన ఏర్పాటు చేశారు. బాల్యవివాహం వల్ల బాలికలకు కలిగే అనర్థాలను నాటిక ద్వారా వివరించారు. ప్రతి పాఠశాలలో ఈ నాటిక ప్రదర్శించాలని ఆర్‌డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచు ఫెర్రర్ రూపకల్పన చేశారని రీజినల్ డైరెక్టర్ మల్లికార్జున, కల్చరల్ మేనేజర్ శ్యామ్ తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూల విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భవ్యశ్రీ కేసులో నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

చిత్తూరు జిల్లాలో హత్యకు గురైన భవ్యశ్రీ కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు నిందితులను కఠినం గా శిక్షించాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం కలెక్టరేట్‌లో డిఆర్ఓ కొండ య్యకు వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళ లు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని విమర్శించారు. కార్యక్రమంలో టిడిపి వడ్డెర సాధికార సమితి జిల్లా కన్వీనర్ పల్లపు రవీంద్ర, రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి నర్సింహులు, వాల్మీకి సాధికార సమితి జిల్లా కన్వీనర్

డిఆర్ఒ కొండయ్యకు వినతి పత్రం ఇస్తున్న బిసి నాయకులు

రామాంజనేయులు, టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, రాష్ట్ర కార్యదర్శి అంజనప్ప, వడ్డెర సంఘం నాయకులు పీట్ల సుధాకర్, నాయనకోట ఆంజనేయులు, అమడగూరు తిరుపాలు పాల్గొన్నారు.

దేవరచెరువును కాపాడాలని వినతి

నంబులపూలకుంట : మండల పరిధిలోని దేవరచెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలని కోరుతూ శనివారం సిపిఐ మండల కార్యదర్శి జి.రమణ తహశీల్దార్ నరేంద్రకుమార్‌కు వినతి పత్రం అందజేశారు. దేవరచెరువు సర్వే నెంబర్ 580లో 61.58 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్నట్లు రికార్డుల్లో ఉండగా క్షేత్రస్థాయిలో సగం పైగా కబ్జాకు గురైందన్నారు. ఈ విషయాన్ని గతంలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదన్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి చెరుకు సంబంధించిన భూమిని కొలతలు వేసి హద్దులను, చెరువుకు వెళ్లే దారులను గుర్తించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవాలని లేనిపక్షంలో రెవెన్యూ కార్యాల యం ముందు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆయనతో పాటు కార్యకర్తలు ఉన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి

ప్రజాశక్తి -పెనుకొండ

రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై వుందని టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి పిలుపునిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుకి నిరసనగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన సామూహిక రిలే నిరాహార దీక్షలు 18వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో శనివారం పార్థసారథి ఆధ్వర్యంలో చేతులకు ఇనుప సంకెళ్లు కట్టుకొని కూర్చుకున్నారు. దీక్షకు సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు సంఘీభావం తెలిపా రు. కార్యక్రమంలో నాయకులు చిన్న వెంకటరా ముడు, రామక్రిష్టప్ప, నరసింహులు, శ్రీనివాసులు, చిన్నప్పయ్య, రామ లింగ, రఘువీర, సిద్ధయ్య, సిద్ధలింగప్ప, నాగరాజు, నాగమణి, గాయిత్రి, అనురాధ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : వైసిపి ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి కక్ష సాధింపే లక్ష్యంగా పని చేస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కమతం కాటమయ్య మండిపడ్డారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సామాహిక రిలే నిరాహారదీక్షల్లో నాయకులు గరుగు వెంగప్ప, కత్తుల బాబి, కరెంటు ఆది, బొట్టు కిష్ట, మోహనా చారి, తోట వాసుదేవ, ఇమామ్, ప్రభాకర్, తిరుమలేశ్, ఇర్షాద్, ఆదెప్ప, కృష్ణమూర్తి, అశోక్, కుళ్లాయప్ప కుర్చున్నారు. అలాగే టిడిపి అధినేత చంద్రబాబుకు అండగా పట్టణంలోని 25వ వార్డులో ఇన్‌ఛార్జి భీమనేని ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు అక్రమ అరెస్టు గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు పరిశే సుధాకర్, చీమల రామాంజి, చీమల సూరి, గడ్డం సూరి, అమర్‌నాథ్‌చౌదరి, రామాంజి, రవి, జయరాములు, చిరంజీవి పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా ప్రజలు వైసిపిని, జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేస్తారని మాజీ ఎమ్మెల్యే ఈరన్న తెలిపారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మడకశిర నుంచి చందకచర్ల గ్రామం వరకూ ఈరన్న ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర వక్కలిగ కన్వీనర్ పాండురంగప్ప, ఆదినారాయణ, అశ్వత్తరామప్ప, రైతు ప్రధాన కార్యదర్శి ఉగ్రనరసింహ, ప్రకాష్, రామాంజనేయులు, ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వినయ్, శీనప్ప, కరియన్న పాల్గొన్నారు.

పెనుకొండ : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి నుంచి పెనుకొండ బాబయ్య స్వామి దర్గా వరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు 26 కిలోమీటర్లు పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రకు పట్టణంలోని దర్గా రోడ్డులో టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎల్.నారా యణచౌదరి, రామ్మూర్తినాయుడు, రంగయ్య, ఓబులేసు, రమణ, రాజగోపాల్, రఘువీర చౌదరి, పాల్గొన్నారు.

బుక్కపట్నం : బుక్కపట్నంలో టిడిపి ఆధ్వర్యంలో డప్పు కొట్టి, విజిల్స్ శబ్దం చేసి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆదినారాయణ, యశోదనాయుడు, లావణ్యాగౌడ్, వెంకటరాముడు, సయ్యద్ పాల్గొన్నారు.

ముదిగుబ్బ : స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో జాతీయ రహదారిపై పీకలు ఊదుతూ ద్విచక్ర వాహనాల ద్వారా హారన్ మోగిస్తూ మోత మోగిద్దాం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి అభిమానులు పాల్గొన్నారు.

హిందూపురం : పట్టణంలో, రూరల్ మండల పరిధిలోని కొటిపి పంచాయితీలో ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష'ను వైసిపి నియోజక వర్గ సమన్వయకర్త, ఇన్‌ఛార్జి దీపికవేణురెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజతో కలిసి ప్రారంభించారు. ముదిరెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దీపిక మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించిన ఘనత వైఎస్ కుటుంబానికే దక్కిందన్నారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డి, కమిషనర్ ప్రమోద్ కుమార్, తహశీల్దార్ స్వర్ణలత, కౌన్సిలర్లు జయప్ప, రాధమ్మ, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో టిడిపి నాయకులు, కార్యకర్తలు గుమిగూడి ఈల వేసి, డప్పులు కొడుతూ, చప్పట్లు కొడుతూ మోగిద్దాం మోత కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు నాయకులు, కార్యకర్తలు ఎల్‌జి బాలకృష్ణన్ సర్కిల్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకూ దీక్ష చేపట్టారు. అంబికా లక్ష్మీనారాయణ, రమేష్‌కుమార్, పాల్గొన్నారు.

మడకశిర : చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ పట్టణంలోని బస్టాండ్‌లో గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రాత్రి 7 గంటల నుంచి శబ్దాలతో మోత కార్యక్రమం నిర్వహించారు. ఇందులో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, పార్టీ పరిశీలకులు పార్థసారథి రెడ్డి, కన్వీనర్లు లక్ష్మీనారాయణ, మనోహర్, గుండుమల రాధాకృష్ణ, కాంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

చేతులకు సంకెళ్లతో నిరసన తెలుపుతున్న బికె పార్థసారథి

గోరంట్ల : పట్టణంలోని చంద్రశేఖర్ థియేటర్ సమీపంలో ఉన్న రహదారిలో మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప ఆధ్వర్యంలో డప్పులు, విజిళ్లతో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఐదు నిమిషాల పాటు మోత మోగించారు. దీంతో వాహనాలు రాకపోకలు నిలిచి పోయాయి. కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, నాయకులు ఎల్ఎన్ నారాయణ స్వామి, నరసింహులు, రాజు, అంపయ్య, నాగరాజు, సుబ్రహ్మణ్యం, పాల్గొన్నారు.

కదిరి టౌన్ : చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 20వ రోజూ కొనసాగాయి. నియోజకవర్గ పత్రాకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప పాల్గొని సంఘీభావం తెలిపారు. కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో కులవృత్తి చేస్తూ సంఘీభావం తెలిపారు. రాత్రి 7 గంటలకు స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద కందికుంట ఆధ్వర్యంలో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో డప్పులు, మంగళ వాయిద్యాలతో కాగడాల ప్రదర్శన చేస్తూ విజిల్లు వేస్తూ మోత మోగించారు.

పుట్టపర్తి అర్బన్ : పట్టణంలోని హనుమాన్ సర్కిల్‌లో పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు డప్పు కొట్టి, విజిల్ వేసి, వాహనాల హారన్ మోగించి మోత మోగింది కార్యక్రమం నిర్వహించారు.

తనకల్లు : టిడిపి యువ నేత కిషోర్ ఆధ్వర్యంలో తనకల్లులో మోత మోగించే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాగేంద్రప్రసాద్, మహబూబ్‌బాషా, దామోదర్, శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : 'మోత మోగిద్దాం' కార్యక్రమంలో భాగంగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. విజల్ వేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ శ్రీనివాసులు, హరినాథ్ చౌదరి, నాగేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు




పుట్టపర్తిలో డప్పు వాయిస్తున్న పల్లె, హిందూపురంలో మోత మోగిస్తున్న టిడిపి నాయకులు, కదిరిలో మోత మోగిస్తున్న కందికుంట వెంకటప్రసాద్, నాయకులు,

'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు రక్ష

ప్రజాశక్తి-కదిరి అర్బన్

పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని ఇంటి వద్దే అందించే కార్యక్రమానికి సిఎం జగన్ శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మూర్తిపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌లో శనివారం చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. వైద్య సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, జబ్బు పడిన వారికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మెరుగైన వైద్యం అందిస్తారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్, కమిషనర్, వైద్యాధికారులు, సిబ్బంది, వైస్ ఛైర్మన్లు, కౌన్సిలర్, కో ఆప్షన్ సభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓబుళదేవరచెరువు : 'జగనన్న ఆరోగ్య సురక్ష' పేదలకు రక్ష అని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలోని కొండకమర్లలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ఆయన ప్రారంభిం చారు. అంతకుముందు 'జగనన్న ఆరోగ్య సురక్ష'లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 15వ తేదీ వరకూ సచివాలయాల పరిధిలో హెల్త్ క్యాంపులు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు పని చేస్తాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎస్వీ కృష్ణారెడ్డి, డాక్టర్ భానుప్రకాష్‌నాయక్, ఎంపిపి పర్వీన్‌బాను, సర్పంచి శ్రావణి, సహకార సంఘం అధ్యక్షులు ఎద్దుల రామ సుబ్బారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు నిస్సార్ అహమ్మద్, మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి తుమ్మల షామీర్‌బాషా, అగ్రి బోర్డ్ ఛైర్మన్ లక్ష్మీరెడ్డి, సర్పంచి జగన్‌మోహన్ చౌదరి, ఎంపిటిసి గంగులమ్మ, పాల్గొన్నారు.

తలుపుల : మండల పరిధిలోని వేపమానిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ కిరణ్ మోహన్ రావు, తహశీల్దార్ శ్రీధర్, వైద్యులు సల్మా, మున్వర్‌బాషా, ఇఒఆర్‌డి శకుంతల, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నిహారిక, ఎంపిపి మహమ్మద్ రఫీనాయక్, కులశేఖర్ రెడ్డి, డికె బాబు, మండల కన్వీనర్ ఫయాజ్ అహ్మద్, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

బత్తలపల్లి : రాష్ట్ర ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉండాలని, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేపట్టినట్లు ఎంపిపి బగ్గిరి త్రివేణి, వైసిపి మండల కన్వీనర్ మదిరెడ్డి జయరామి రెడ్డి, వైద్యాధికారి గంగిరెడ్డి, ఈఒఆర్జీ దివాకర్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని అప్పరాచెరువు గ్రామ సచివాలయం వద్ద సర్పంచి శారదమ్మ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్యులు గంగిరెడ్డి, రామకృష్ణ, స్పెషలిస్టు డాక్టర్స్ గోపిక, సమీరారెడ్డి, వాసంతి ప్రజలకు వైద్య చికిత్సలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా లెప్రసీ నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య, ధర్మవరం డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సెల్వియాలు పర్యవేక్షించారు. కార్యక్రమంలో సీడీపీవో సరస్వతి, సిఎస్‌డిటి శారద పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : ప్రజల ఆరోగ్యమే తమ లక్ష్యం అని మెడికల్ ఆఫీసర్ పుష్పలత తెలిపారు. మండలంలోని కుణుతురు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో 65 మందికి కంటి పరీక్షలు, 57 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించారు. ఐసిడిఎస్ అందించే పోషక ఆహారం గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దర్శనమల డాక్టర్ దిలీప్ కుమార్, స్పెషలిస్ట్ డాక్టర్లు వినోద్ కుమార్, మనోరంజన్, జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి తిప్పయ్య పాల్గొన్నారు.

గాండ్లపెంట : ప్రతి పేదవానికీ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య చికిత్సలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే డా.సిద్దారెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని కటారుపల్లి సచివాలయం వద్ద నిర్వహించిన జగన్నసురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అన్న కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్య అధికరులు ఉమామారుతి, ప్రసాద్, ఫక్రుద్దీన్ ఎంపీడీవో రామనాయక్, ఎంపీపీ టి.జగన్మోహన్, వైసీపీ మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్ అలీ, వైఎస్ ఎంపిపి గంగోజమ్మ, సర్పంచి రవీంద్ర నాయక్ గంగోజమ్మ పాల్గొన్నారు.

రొద్దం : మండల పరిధిలోని పాతర్లపల్లి గ్రామంలో చేపట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని సర్పంచి రూప, ఎంపిపి చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సంపూర్ణ పోషక పదార్థాల ప్రదర్శన ఏర్పాటు చేసి వాటి వల్ల కలిగే లాభాలను సిడిపిఒ శాంతలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుజాత వివరించారు. కార్యక్రమం లో

గాండ్లపెంటలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పివి సిద్ధారెడ్డి

అనురాధ, అంగన్వాడీ కార్యకర్తలు నిర్మల, త్రివేణి, రాధ, జయమ్మ, సరస్వతి, శ్రీదేవి, అలివేలమ్మ, అరుణ, ప్రభావతి, నాగమణి, పాల్గొన్నారు.

గుడిబండ : వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు వరం అని రాష్ట్రవక్కలిగ సంఘం ఛైర్‌పర్సన్ నళినిరంగేగౌడ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని కెఎన్.పల్లి గ్రామంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచి లక్ష్మీదేవి, సింగిల్‌విండో అధ్యక్షులు చంద్రప్ప, సిసిగిరి సర్పంచి యంజేరే గౌడ్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ, రమేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

మడకశిర : రొళ్ల మండల పరిధిలోని రత్నగిరి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఆజాద్, తహశీల్దార్ హసీనా సుల్తాన్, ఇఒఆర్‌డి క్రిష్టప్ప, ఆరోగ్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి విజయ్‌కుమార్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా, తహశీల్దార్ రంగనాయకులు, ఇఒఆర్‌డి సుధాకర్, సర్పంచి అనిత, ఎంపిపి ప్రమీల మూర్తి, జడ్పిటిసి పాలే జయరామ్‌నాయక్, వైసిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, సచివాలయ కన్వీనర్ కసిరెడ్డి నరసింహారెడ్డి, ఎంపిటిసి సునందమ్మ, పాల్గొన్నారు.

సోమందేపల్లి : స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమా న్ని మేజర్ పంచాయతీ సర్పంచి గంగాదేవి నరసింహమూర్తి, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం, ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ సురేష్‌కుమార్, ఇఒఆర్‌డి నాగరాజు రావు, జడ్పిటిసి డిసి అశోక్, ఉపసర్పంచి వేణు, వైద్యులు హరీష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు, ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

రొళ్ల మండలం రత్నగిరి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం, రొద్దంలో కూరగాయల ప్రదర్శన